# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



ఉత్తర అమెరికాలో ప్రప్రథమ తెలుగు నాటకం [భమిడిపాటి రాధాకృష్ణ రచన]

## ఇదేమిటి!

సంగీతం: కె.వి.ఆర్. చారి

కళ: తాడికొండ శర్మ

దర్శకత్వం: అప్పాజోస్యుల సత్యనారాయణ



SEPTEMBER 12, 1987: FRANKLIN HIGH SCHOOL, SOMERSET, NEW JERSEY

నటీనటులు, దర్శకులకు తెలుగు కళాసమితి శుభాకాంక్షలు


TFAS
c/o Dr. R.K.Jonnada
77 Hillcrest Avenue
Morristown. NJ 07960



Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID
Permit#55
SOMERSET, NJ


TO


సెప్టెంబరు 1987

SEPTEMBER 1987

# We May Not Be Legendary Yet . . .
# But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30   All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

## హాబీ

ఆ ఆడపిల్లలిద్దరూ సిస్టర్స్. వారికి 'ముగ్గులు' వేసే అలవాటు వున్నది. అందుకే ఎప్పుడూ ఒకచేత్తో ముగ్గుల డబ్బా, ఒక చేత్తో తాము రకరకాలుగా వేసిన ముగ్గుల ఆల్బం వుంటుంది. వారి హాబీ వారి వీధి వరకే కాదు, మిగతా వీధులకు లేదా ఇండియాలోని వీధులన్నిటికీ ఎగ్రబాకాలనీ వున్నది. దానికై వారు ఎన్నెన్నో ప్రయోగాలు చేశారు, చేస్తున్నారు.

వాటిల్లో ముఖ్యంగా...

ఎక్కడ ముగ్గుల పోటీలు వున్నా పాల్గొంటారు. ఒకటో అరో బహుమతులూ పొందారు.

రెండు: ఇప్పుడు వచ్చే రకరకాల వార పత్రికలూ, పక్ష పత్రికలూ, మంత్లీలూ అన్నిటికీ ముగ్గులు వేసి పంపేవారు. కొన్ని పడేవి. కొన్ని తిరిగి వచ్చేవి.

మూడు: డైరక్టుగా ఆయా పత్రికాధిపతుల ఆఫీసుల కెళ్ళి వారికి తమ ఆల్బంచూపి, వీలైతే వారిముందే ముగ్గువేసి చూపించేవారు.

ఆ పత్రికాధిపతులు ముందు ఆనందించి చివరికి వీరంటే రోదించే పరిస్థితికి వచ్చారు. ముగ్గుల శీర్షికలు పత్రికల్లోంచి తీసివేశారు.

అయినా వారు పట్టువదలని ఆడ విక్రమాదిత్యులు.


ఊర్లో ఆడవారనే వారందరి దగ్గరకూ పోయి తమ ముగ్గులు ఏయే పత్రికల్లో వచ్చాయో, ఆ ఎడిటర్ తమకు ఎంత ముఖ్యుడో, అతనితో తమకెంత 'దగ్గరి' సంబంధముందో ఏకరువు పెట్టి వారికి ముగ్గుల గురించి వివరించి వాళ్ళ ఇంటి ముంగిట ముగ్గులు వేసి అర్థరాత్రి దాకా 'ముగ్గుల భజన' చేసేవారు. మొదట్లో సరదా పడిన ఆడజనం తమ మొగుళ్ళు చేసే 'రభస' తట్టుకోలేక ముగ్గుల సిస్టర్స్ వస్తే చాలు-గుమ్మాలు మూసుకునే పరిస్థితికి వచ్చారు, ముగ్గులు కొంపల ముందు లేకపోయినా పర్వాలేదనుకొని.

సిస్టర్స్ ఎక్కడికి పోయినా తమ విద్యకు ఎదురౌస్తోందని బాధపడి ఏం చేయాలో తోచక ఒక వినూత్నమైన ముగ్గువేసి ప్రపంచ పటంలోకి ఎక్కాలనుకొన్నారు. దాని పర్యవసానమే వంద కిలోల ముగ్గు పిండితో రథం ముగ్గువేసి, ప్రజల ముక్కులకు వారి స్వంత వ్రేళ్ళు వేయించాలనుకొన్నారు.

ఒకనాటి రాత్రి వంద కిలోలతో ముగ్గు మొదలు పెట్టారు. వేస్తున్నారు వేస్తున్నారు...రథం త్రాడు దగ్గరకు వచ్చారు. ఇంకా యనభై కిలోల ముగ్గు వున్నది. ఆ ముగ్గు త్రాడుగా వేస్తూ వెళ్తున్నారు...వెళ్తున్నారు... ఎటువైపుకి వెళ్ళారో, తెలియదు. ఎంత దూరం పోయారో తెలియదు.

పాపం! ఆ సిస్టర్స్ తల్లిదండ్రులు ఈ రోజుకీ తమ పిల్లల కోసం వెతుక్కొంటున్నారు.

— ప్రసాదొరెడ్డి




"Dear Mom and Dad," a young college student wrote home to his family. "I haven't heard from you in nearly a month. Please send me a check so I'll know you're all right."

Smith: "Hello, old chap, you're looking very tired this morning. What's wrong?"

Jones: "Well, it's like this. I snore so loudly that I wake myself up, and I don't know what I can do about it."


Smith: "Why don't you try sleeping in another room?"

It had rained hard. The windshield was sprayed with muddied water and the car had narrowly escaped several collisions. "Wouldn't it be a good idea to wipe off the windshield?" asked the anxious passenger.

"Not worth the bother," replied the driver cheerfully, "I left my glasses at home."

"Before we were married, you promised you would never look at another woman."

"I thought you understood that was only a campaign promise."



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటం: 4 సెప్టెంబరు '87 సంచిక: 9

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1986–1988**

President
Dr. Rama K. Jonnada
(201)267–1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565–7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821–4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267–7424

Committee Chairpersons

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390–4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201)445–3279

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886–4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297–7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445–6098



*Editor*
Dr. Kidambi Raghunath
1, Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876



We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.


## మా మాట

"ఇదేమిటి!" నాటక ప్రదర్శకులకూ, ఆహూతులకు అభినందనలు. తలపెట్టిన మా మొదటి కార్యక్రమము బాగా జరుగుతుందనే అనుకుంటున్నాము. ముందు ముందు ఈ ప్రత్యేక కార్యక్రమములను ఏర్పాటు చేయగలమనే అనుకుంటున్నాము.

19 వ సెప్టెంబరులో రాజలక్ష్మి ఫౌండేషన్ వారి ఆహ్వానం పురస్కరించుకుని మా అనుభవాలను సారం వెల్లగలరనే భావిస్తున్నాము. వివరములను లేఖల్లో పంపించండి.

15 వ సెప్టెంబరులో ఎన్నికలను గురించి ప్రకటన చూడండి. మీ అందరూ కార్యనిర్వాహకవర్గంలో చేరగలరనే భావిస్తున్నాము. డా. కె.ఎల్.ఎన్ ప్రసాద్, డా. కె. రెడ్డి గార్లకు సంతాపం ప్రకటిస్తున్నాము.

మీ అభిప్రాయములను తప్పక పంపగలరని అనుకుంటున్నాము.

ఇట్లు
మీ శుభాకాంక్షలతో
రామకృష్ణ జొన్నాడ
(కె.ర).

## విషయసూచిక ..........INDEX :


1. మా మాట ... 4
2. హాబీ -- కథ ... ప్రశాంత ... 3
3. మా ముఖచిత్రం .... కె.ర. ... 5
4. మాతరం కాదు .. కథ ... గోదావరి శర్మ ... 6,7
5. నిత్యసత్యములు ... పురాణం సీత ... 8,14
6. వెయ్యివోట్ల కవిత్వం ... ఆరుద్ర ... 9
7. చెప్పింది చేసుంటే ... ఆరుద్ర ... 9
8. Vinayaka chavithi Review ... 10
9. Youth & Adult ... Lalitha Kattoju ... 10
10. 20 QUESTIONS .. ANUPAMA KATTOJU ... 11
11. ఆపరిచిత లేఖ ... సెంట్ 20 పర్ రజని ... 12,13
12. RAMAMURTHY ... AWARD WINNER ... 14
13. RAJALAKSHMI FOUNDATION ... 15
14. వార్తలు ... 16
15. Election Announcement ... 17
16. మామునవి ... 17
17. ARTS EXHIBITION ... 18
18. దీపావళి ప్రోగ్రాం ... 19
19. సంతాపం ... 20
20. ప్రాంతీయత్వం ... 21,22,23
21. కవుల పుణ్యకర్మలు ... 23
22. కరెంట్ ... ఆలివేని తులసీమోహన్ ... 23
23. ప్రేమ స్పర్శ కరువైంది. కథ ... ప్రశాంత్ ... 24,25
24. సుస్వరముల కల్పనలు .. తం మ ... 25
25. సుందరకాండ ... 26,27,28
26. Hindu Religion ... 29
27. Errata ... 30
28. INSURANCE · DAMA ... 31
29. QUESTON OF THE MONTH ... 32
30. ANSWERS TO 20 QUESTIONS ... 33



ADVERTISERS: 1. Ali Enterprises 11, 2. ATIF 2 3. B&A Securities 10 4. Bankof Baroda 15; 5, Bank of India 14; 6. Century21 16 7. Coral & Jade 30; 8. Dama 19; 9. DataGuru 32; 10. Delhi Palace 23; 11. Foster Labs 24; 12. India Bazaar 33; 13. Jewels India; 3; 14. Kamala Enterprises 32; 15. Kasthuri Potharaj 9; 16. Krishna Vempaty 27; 17. Lakshmi Palace 21 18. lakshmi Vadapalli 16; 19. Madras Sari Center 25; 20. Murthy Mukkavilli 28; 21. Paul Rajan 28; 22. Prasad Gudavalli 27; 23. Priya Fabrics 8; 24. Radhika Nagubandi 25. R.K. Video 5; 26. Ramalakshmi Yerramilli 8; 27. Sapna Sarees 35; 28. Sam&Raj 36; 29. Sari Emporium 32; 30. Shobha Sarees 34; 31. Skyline Travels 22; State Bank of India 31 33. Thoga Viswam 26; 34. Vijaya Radhakrishna 26; 35. VRD Systems 5; Neetha Corals 21. 37. Chand Palace 13



**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

## మా ముఖ చిత్రం

మన సమితి చరిత్రలో మొట్టమొదటిసారిగా "తెలుగుజ్యోతి" సహాయార్థం శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ రచన **"ఇదేమిటి?"** నాటకం సెప్టెంబరు 12న ప్రదర్శింపబడుతున్నది. మన అధ్యక్షులు జొన్నాడ రామకృష్ణ గారు ప్రతి సంవత్సరం మన పత్రిక సహాయ నిధి కని ఒక ప్రత్యేక కార్యక్రమము ప్రతి సంవత్సరము ప్రదర్శించవలెనని సూచించగానే మన కార్యవర్గం వెంటనే ఆమోదం చేసింది. ఈ దేశంలో ఇటువంటి బృహన్నాటకము నిర్వహించవలెనంటే ఎంతో కష్టసాధ్యమైనా శ్రీ ఉప్పాజోస్యుల సత్యనారాయణ గారూ, మిగతా వారూ నడుంకట్టి నాటకం విజయవంతంగా ప్రదర్శించవలెనని నడుం కట్టారు. సుమారు నాలుగు నెలలుగా ప్రతి వారాంతము (ఒక్కొక్కసారి శుక్ర, శని, ఆదివారాలలో కూడా) ఇతర పనులను వదులుకుని, ఎన్నో ఒడిదుడుకులకు ఓర్చుకుని, నాటకమునకు తగిన దుస్తులను, సెట్టింగులనూ తామే సమకూర్చుకుని, కొందరు నటులు మధ్యలో వ్యక్తిగత, అనివార్య కారణాలవల్ల మానివేయవలసి వస్తే అప్పటికప్పుడు మిగతా వారిని ఎంపిక చేసుకుని, ఈ నాటకమును సమర్పిస్తున్నారు. **డా. ఉప్పాజోస్యుల సత్యనారాయణ గారు**, ఎన్నో సంవత్సరములుగా ఉత్తరాదిలో ప్రవాసములో నాటకాలను ప్రదర్శిస్తున్నారు. స్టీవెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఆయన కంప్యూటర్ శాఖలో ప్రొఫెసరుగా వున్నారు. **శ్రీ ఎర్రగుంట్ల రఘునాథరావుగారు** న్యూయార్కు, న్యూజెర్సీ ప్రాంతములలో గత 16 సంవత్సరములుగా ఎన్నో నాటకాలలో నటించారు. దర్శకత్వం వహించారు. ఇవేగాక ఆయన ఎన్నో కథలను, కథానికలను కూడా రచించారు. **శ్రీ రావినూతల రమణారావు గారు** ఈ మధ్యనే సరదాగా నటన మొదలుపెట్టారు. పాత్రను అర్థం చేసుకుని సమర్థవంతంగా నటించడం ఆయన ప్రత్యేకత. **శ్రీ లోగా విశ్వం గారు** ఎన్నో సంవత్సరాలుగా తెలుగు సంఘముల కార్యకర్తగానూ, కార్యనిర్వాహకులగానూ పాల్గొన్నారు. నాటకానుభవం కూడా వుంది. **శ్రీ బుర్రా నాగేంద్రుడు గారు** ఎన్నో సంవత్సరాలుగా పరోక్షంగా మన సమితి కార్యకలాపాలలో సహాయం చేస్తున్నారు. 1983 మన సమితి ప్రథమ సంక్రాంతి కార్యక్రమములో ఆయన గిరీశం ఏకపాత్రాభినయం చేశారు. **డా. కే.వి. ఆర్. చారిగారు** మన తెలుగుజ్యోతి సంపాదకవర్గంలోని వారు. ఈ నాటకమునకు సంగీత సారథ్యం వహించడమే గాక ఒక ముఖ్య పాత్ర ధరిస్తున్నారు. మన సమితికి ఎన్నోరకాలుగా సహాయం చేస్తూ వస్తున్నారు. **శ్రీ తాడికొండ శివకుమార శర్మ గారు** తెలుగు నాటకరంగానికి క్రొత్త. చక్కని నటకులు. ఈ నాటకమునకు కళాదర్శకత్వం వహిస్తున్నారు. **కుమారి శిరీష గారు** ఈ దేశంలో నివసిస్తున్నా చక్కగా తెలుగు నేర్చుకుంటూ ఒడిగిన లక్షణం వెంటనే ఈ నాటకంలో మొట్టమొదటిసారిగా నటిస్తూంది.. వీరందరూ మన సమితి ద్వారా ప్రత్యక్షంగా ఎంతో సహాయం చేస్తున్నారు. వీరందరికీ నా తరఫున, మన సమితి తరఫున మనః పూర్వక కృతజ్ఞతలను తెలుపుకొంటున్నాను. మున్ముందు మరుగునవున్న కళాకారులందరూ ముందుకు వచ్చి, భవిష్యత్తులో మన తెలుగు సంస్కృతీ వికాసానికి తోడ్పడగలరని ఆశిస్తున్నాను.

— కిడాంబి రఘునాథ్,
సంపాదకులు, తెలుగుజ్యోతి.


Professional Quality Transfer of VIDEO TAPE through


**DIGITAL SYSTEM**

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)

FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.

Transfer done at very competitive rates.

NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**

**R.K. VIDEO DUB INC.**

**60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377**

**CALL TOLL FREE 1-800-851-8514** (Outside N.Y. State)

**IN N.Y. STATE, CALL**
**(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757**

**IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181**

Ask for Rita or John

**IN FLORIDA, CALL (305) 372-9443**



VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

• తెలుగు కళాసమితి(న్యూజెర్సీ) ఉగాది మినీకథల పోటీలో రు. 150 గెలుపొందిన రచన

# మీతరంకాదు

కె. గోదావరిశర్మ

ప్రొఫెసర్ రావుగారు కళ్లు మూసు కొని దీర్ఘాలోచనలో నిమగ్నమై ఉన్నారు. ఆ ఆలోచన ఏదో అప్రియ మైనది కాబోలు, ఆయన ముఖం బాధతో మ్లానమై ఉంది.

"సర్, పిలిచారట!"తలుపు దగ్గర నిల బడి వున్నాడు మహేశ్వర్, చూపుడు వేలితో కీ చైన్ గిరగిర తిప్పుతూ.

అతడి గొంతులో నిర్లక్ష్యం, తనకి గురువుగారైన ఒక విద్యానిధి ఎదుట అతడు నిలబడ్డ తీరూ అతడు విద్యకు దేవాలయమైన ఆ విశ్వవిద్యాలయంలో వుండ డానికి అనర్హుడని చెప్పక చెపుతున్నాయి. కాని డాక్టర్ మహేశ్వర్, ఎం.ఎస్‌సి., పిహెచ్.డి., ఆ విశ్వవిద్యా లయంలో, అదే శాఖలో లెక్చరరు. ప్రొఫెసర్‌గారు కొన్నేళ్ల క్రిందట తనకి గురువైనా, ప్రస్తుతం తను సహోద్యోగి కాబట్టి మరి ఆయనని గౌరవించక్క ర్లేదని అతడి అభిప్రాయం. అదీ కాక, అతడి ధీమాకి ఇతర కారణాలూ ఉన్నాయి.

మహేశ్వర్ ఎం.ఎస్‌సి., పాస్ కావడం, రిసె ర్చిలో ఫెలోషిప్ రావడం, మూడేళ్లు తిరక్కుండా డాక్టరేట్ రావడం, లెక్చరర్‌గా నియామకం- ఇవేవీ అతడి ప్రతిభని బట్టి జరిగినవి కావని యూని వర్శిటీలో అందరికీ తెలుసు. ప్రొఫెసర్ రావుగారికి మహేశ్వర్ అంటే వ్యక్తిగతమైన ద్వేషం ఏమీ లేదు. కాని ప్రతిభ కోసం తాపత్రయపడే వ్యక్తి కనక, మహేశ్వర్ ఆయా ఘట్టాలలో సాధించిన సునాయాస విజయాన్ని ఆయన హర్షించలేక పోయారు. ఆపనూ లేక పోయారు. మహేశ్వర్ మాత్రం ఆయన తన ప్రగతికి అడుగడుగునా అడ్డు తగులుతున్నాడని, అంచేత తనకి శత్రువనీ నమ్ము తున్నాడు.

"రా, కూర్చో" అన్నారు ప్రొఫెసర్ రావు గారు, నెమ్మదిగా. మహేశ్వర్ వచ్చి ఆయనకి ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు.

"ఫుల్ బ్రైట్ ఫెలోషిప్‌కి నిన్ను రికమెండ్ చేశారటగా! కంగ్రాచ్యులేషన్స్!" అన్నారాయన, ప్రశాంతంగా.

"థాంక్యూ" అని గొణిగాడేగాని, ఆయన గొంతులో వ్యంగ్యం ఏమైనా ఉందా అని ఆలో చించాడు మహేశ్వర్. కాని సైన్సులో అఖండ మేధావి అయిన ప్రొఫెసర్ రావుగారు వ్యంగ్యమూ వక్రోక్తి వంటి కావ్య సామగ్రి ఉపయోగించడంలో మాత్రం నిష్ణాతుడు కాదు. అయినా, పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది కదా!

జరిగిన దేమిటంటే, ఆ ఫుల్ బ్రైట్ ఫెలో షిప్‌కి ప్రొఫెసర్ రావుగారు అప్లై చేశారు. ఇక్కడి పూజార్లు ఆటంకపెట్టక పోతే ఆయన కా ఫెలో షిప్పు సులభంగా వస్తుంది. కాని రాజకీయాలలో ఏమాత్రం ప్రవేశంలేని ఆయనకి ఆ గౌరవం అనవసరమని తలచిన వాళ్లు కొందరు, మహేశ్వర్



శ్రేయోభిలాషులు, అతడినీ అప్లై చెయ్యమని సలహా ఇచ్చారు. యువమేధావుల్ని ప్రోత్సహించే సదాశయంతో వైస్-ఛాన్సలర్‌గారు ప్రొఫెసరురావుగారి దరఖాస్తును వెనక్కి పెట్టి, మహేశ్వర్ దరఖాస్తును రికమెండ్ చేసి పంపించారు యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్‌కు.

ఈ సంగతి ఇంతవరకు ప్రొఫెసర్ రావు గారికి తెలియ దనుకున్నాడు మహేశ్వర్. నిజానికి అతడి అప్లికేషన్ ప్రొఫెసర్ రావుగారే ఆ శాఖాధిపతిగా ఫర్‌వార్డ్ చెయ్యాలి. ఆయన వేసి వుండేవాడే. కాని ఎందుకైనా మంచిదని, ఆయన ఒక రోజు సెలవులో వున్న సమయం చూసి ఇన్-ఛార్జి హెడ్ చేత సంతకం పెట్టించి అప్లికేషన్ పంపించేశాడు మహేశ్వర్. తరవాత కూడా తను ఆ ఫెలోషిప్‌కి అప్లై చేసినట్టు ప్రొఫెసర్ గారికి చెప్పలేదు. అయినా పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగితే లోకం చూడలేదా? ఆ మర్నాడే ఇన్‌ఛార్జి హెడ్ ఆయనతో ఆ విషయం చెప్పాడు. తరవాత జరిగినది ఇది.

ఇప్పుడు ప్రొఫెసరుగారు పిలిచి స్వయంగా అభినందించగా, తేలుకుట్టిన దొంగలా మౌనంగా వుండిపోయాడు గాని, ఎక్కువసేపు అలా వుండలేక పోయాడు. ''ఆ రోజు- నేను అప్లై చేసినప్పుడు మీరు సెలవులో వున్నారు సార్'' అన్నాడు. సంజాయిషీ ఇస్తున్నట్టు.

''సరే, దాని కేముందిలే! అప్లై చెయ్యడం మంచిదే. ఇంకా కుర్రాడివి, వృద్ధిలోకి రావలసిన వాడివి. ఈ వయసులోనే ఫారిన్ వెళ్లి రావాలి...'' ఇలా అని, ఎదురుగా గోడమీద ఐన్‌స్టీన్ ఫోటోకేసి చూస్తూ నిశ్శబ్దంగా ఉండిపోయారు ప్రొఫెసర్ రావుగారు.

కొంచెంసేపు చూసి, ఇక కూర్చోవడం ఇబ్బందిగా తోచి, సెలవు పుచ్చుకుందా మను కున్నాడు మహేశ్వర్. కాని ప్రొఫెసర్‌గారు హఠాత్తుగా మొదలెట్టేరు, పెదవుల మీద అదో రకమైన చిరునవ్వుతో. ''దాదాపు ఇరవై సంవత్సరాలక్రిందట ఇదే డిపార్ట్‌మెంట్‌లో జరిగిన సంఘటన చెపుతాను విను. నే నప్పటికి ఇంకా రిసెర్చిస్కాలరుగా వున్నాను, ప్రొఫెసర్ వినయ్ ముఖర్జీగారి దగ్గర. ఆయనా అప్పటికి యువకుడే. నలభై కూడా వుండవు. కాని సబ్జెక్టులో మంచి దిట్ట. నేను అహోరాత్రాలు శ్రమించి హైపోథసిస్ తయారు చేసి ఆయనకి చూపించాను. ఆయన అది చదివి ఉప్పొంగి పోయారు. నా ఊహల్ని, ఆలోచనల్ని ఎంతో మెచ్చుకున్నారు. అప్పటి నుండి నేను పరిశోధనలు చేసి నా థీసిస్‌ని ప్రయోగాత్మకంగా నిరూపించే వరకు ఆయనా నాతో కలిసి పని చేసి నా కెంతో సహకరించారు. అది పూర్తయ్యాక, నాకు డాక్టరేట్ వచ్చాక, నాకు 'యంగ్ సైంటిస్ట్' అవార్డు వచ్చింది. అది వచ్చిన చాలా కాలానికి గాని నాకు తెలియలేదు- ఆ రోజులలో ఆయనే ఆ యంగ్ సైంటిస్ట్ అవార్డుకి ప్రయత్నిస్తున్నారని, నేను నా సిద్ధాంతాన్ని చూపించే సరికి తన కన్న ఎక్కువగా నాకు ఆ అవార్డు రావాలన్న కోరికతో తన ప్రయత్నాలు విరమించి నా కృషి పూర్తయ్యే దాకా నాతో బాటు ఆయనా శ్రమించారని! తెలిశాక సిగ్గుపడి వెంటనే ఆయన దగ్గరికి వెళ్లి క్షమించమని వేడుకున్నాను. అప్పుడాయన ఏ మన్నారో తెలుసా? నా కిప్పటికీ గుర్తున్నాయి ఆ మాటలు. 'చూడు రావ్, ఎవరి దారికి ఎవరూ అడ్డురావడం అంటూ వుండదు. ఎవరి ప్రతిభ వారిది. ఎవరి కృషి వారిది. నీకు అర్హత వుంది. అవార్డు వచ్చింది. దానికి నేను ఏ మాత్రమైనా కారణభూతుణ్ణయానంటే అది నాకు సంతోషమే' అన్నారు. 'కాని తన్ను మాలిన ధర్మం ఎక్కడైనా ఉంటుందా సార్? పెద్దవారు, మీరు మానేసి నాకా గౌరవాన్ని ఇప్పించడం... ఎందుకో, నేను దోషిలా ఫీలవుతున్నాను సార్...' అన్నాను. ఆయన నవ్వి, 'దీనిలో నీ తప్పేం వుంది? నాకో నీకో ఎవరికో ఒకరికే అవకాశం వుంది ఈ సంవత్సరం! నాకు అవార్డు రావడం కంటే నీకు రావడమే నాకు ఎక్కువ ఆనందాన్నిస్తుంది. 'పుత్రాదిచ్ఛేత్ పరాజయం' అన్న మాట వినలేదూ నువ్వు? శిష్యులు కూడా పుత్రులే. జ్ఞానపుత్రులు!' అన్నారాయన. నేను కన్నీళ్లతో ఆయన పాదాలకు నమస్కరించాను...'' చెపుతున్న రావుగారి గొంతు ఉద్వేగంతో కంపించింది. మహేశ్వర్ తల వంచుకున్నాడు.

''అప్పటికీ నేను ఊరుకోలేకపోయాను. 'నా వల్ల మీకు రావలసిన గౌరవం పోయింది. నేనేం చేసి మీ ఋణం తీర్చుకోగలను?' అన్నాను. ఆయన నవ్వి ఏమన్నారో తెలుసా? 'నువ్వు నీ శిష్యులకి ఇలాంటి ప్రోత్సాహమే ఇయ్యి. అదే నువ్వు నాకిచ్చే గురుదక్షిణ' అన్నారు తేలిగ్గా నవ్వుతూ...'' ప్రొఫెసర్ రావుగారు దీర్ఘంగా నిశ్వసించారు. ''ఆ రోజులే వేరు... ఆయన ప్రస్తుతం లేరు. ఆయన కోరిన విధంగా నేను ఇంతవరకు ఆయన రుణం తీర్చుకోలేక పోయాను. ఇప్పుడొక అవకాశం వచ్చినట్టే వచ్చి చేజారిపోయింది...'' అన్నారు.

మహేశ్వర్ అర్థం కానట్టు చూశాడు.

''మరేం లేదు. నీకు ఈ ఫుల్‌బ్రైట్ ఫెలోషిప్‌కి అప్లై చేసే ఉద్దేశ్యం వున్నట్టు చెపితే నేను సంతోషంగా ప్రోత్సహించే వాడిని. నేనూ దానికి దరఖాస్తు పెట్టిన సంగతి నీకు తెలిసే వుంటుంది. దానిని ఉపసంహరించుకుని వుండేవాడిని. అయితే ఇప్పుడు నాది కాక నీ అప్లికేషనే పంపించారనుకో! అయినా, నాకూ సంతృప్తిగా వుండేది...'' అన్నారు ప్రొఫెసర్ రావుగారు.

మహేశ్వర్ ఆయన వైపు అనుమానంగా చూశాడు. తనని వ్యంగ్యంగా విమర్శించడానికి, ఇలా అవమానించడానికే తనని పిలిపించాడని పించింది అతడికి. తనని పరిహసించడానికే ఎప్పటివో కథలు చెప్పి వాటితో తను చేసిన దానిని పరిపోల్చుతున్నాడనిపించింది. దానితో కోపమూ వచ్చింది. దానికి సహజమైన ఆవేశమూ తోడైంది. అంచేత తనని తాను సమర్థించుకుంటూ, ''మీరు చెప్పేవి సత్యకాలపు కథలు సర్! దిసీజ్ ఎ కాంపిటేటివ్ వరల్డ్! ఎవరికి అవకాశం వస్తే వాళ్లు అందిపుచ్చుకోవాలి. సెంటిమెంట్లు, ఆదర్శాలు అని పట్టుకు వేలాడితే బాగుపడం. ఏం చేస్తాం? లోకం అంతా అలాగే వుంది. పని జరగడం ప్రధానంగాని, అది ఎలా జరిగిందని చూడకూడదు. కాలంతో బాటు మనమూ మారాలి. మీరు ఎప్పుడో మీ ప్రొఫెసరుకి విధేయంగా వున్నారంటే ఆ రోజులు వేరు. ఇది మీ తరం కాదు. మీకు నచ్చినట్టు ఏమీ జరగదిప్పుడు. సారీ!'' అన్నాడు ధుమధుమలాడుతూ.

ప్రొఫెసర్ రావుగారు ఏమీ మాట్లాడకుండా అతడివైపే చూస్తూ ఉండిపోయారు.

ఇబ్బందిగా కుర్చీలో కదిలి, ''వస్తాను, సర్'' అన్నాడు మహేశ్వర్, లేస్తూ.

ప్రొఫెసర్‌గారు విషాదంగా నవ్వి ''నువ్వు అన్నది నిజం. ఇది మా తరం కాదు. ఇలా ప్రవర్తించడమూ మా తరం కాదు...'' అన్నారు.

వినిపించుకోనట్టు బయటకి వెళ్లిపోయాడు మహేశ్వర్. ●

---

గాయత్రిగారూ, మీరు ఈ మధ్య పాటలు పాడటం మానేశా రెందుకని? - అని అడిగాడు విలేఖరి.

'నా పాటలంటే చెవికోసుకునే వారి సంఖ్య ఎక్కువై పోయిందండీ!'

—వై. చంద్రశేఖరరెడ్డి, నగరి

---

న్యూజెర్సీ తెలుగు కళాసమితి ఆధ్వర్యాన ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక నిర్వహించిన పోటీలో రు.50 గెలుచుకున్న కార్టూను



# నిత్య సత్యభామ(లు)

సామాజిక దృక్పథంతో చూస్తే దీపావళి పండగ టపాకాయలు వున్నవాళ్ళకీ, లేనివాళ్ళకీ మధ్య సంఘర్షణ కాదు-టపాకాయలు కాల్చగలిగిన వారికీ, కాల్చలేని వారికీ మధ్య సంఘర్షణ. దీపావళి పండగ బాగా చేసుకోవాలంటే దేశం నిండా చీకట్లు బాగా వుండాలి! పండగలు బఫర్లు లాటివి. కాస్సనిత్య జీవనసంగ్రామంనుంచితప్పుకుని సంతోషంగా సవిలాసంగా సరదాగా వుండడానికి ప్రయత్నించడం నేరం కాదుగదా! అయినా దీపావళి పెట్టీ బూర్జువా విలాసం అని, అది కలవారి కులుకు అనీ కొందరంటారు. దీపావళి గురించి శాస్త్రీయమైన చర్చ చేయడం కంటె చేతులు కాలకుండా టపాకాయలు కాల్చుకోడం ముఖ్యం. దీపావళి ఓ కుట్ర అని గుడ్లెర్రజేయడం కంటె ముత్యాల మతాబా వెలుగుల్ని చూసి మురిసి పోగల శక్తిని కోల్పోకుండా మనిషి మిగలడం ముఖ్యం. పండగలు మనుషులు సీరియస్సయి టపాకాయల్లా పేలిపోడానిక్కాదు-దట్సాల్!

మా మావయ్యగారికి పండగలంటే అరికాలి మంట-అంతా వేస్టని. కాని పిండివంటలంటే చాలా భ్రమ. గారెలు ఆవడలు పాయసం తినకుండా ఎలాగ? పిండివంటలంటే యిష్టం పొయ్యంటే కోపం వుండకూడదు సుఖం కడుపులో దుఃఖం దాక్కున్నట్లే. దుఃఖాల మధ్య చిన్న చిన్న సుఖాలు-వీట్ని ద్వేషించేవాళ్ళు జీవితాన్ని జీవితానందాన్ని ద్వేషించినట్లే-మేధావులకంటే ఆవులు గొప్పవి. అవి పాలనన్నా యిస్తాయి పెళ్ళాన్ని ముద్దెట్టుకుంటే ఎంగిలవుతుందనీ, టపాకాయలు కాలిస్తే చేయి కాలొచ్చనీ ఆలోచించేవాళ్ళు శుద్ధ క్రేక్స్. నన్నడిగితే చవటలంతా చచ్చిల్లూ మనవంతా ఆనందోబ్రహ్మలం. లంకలో రావణాసురుడు టపాకాయలు కాల్చాడా లేదా అని ఆలోచిస్తూ కూర్చుంటే ఏం లాభం? ఫూల్సు ఆలోచిస్తారు. మంచివాళ్ళు ఆనందిస్తారు ఓ మంచి విషయాన్ని గుర్తించి ఆనందించాలంటే మనిషిలో కొంత మంచితనం అమాయకత్వం వుండాలి దాన్ని ధ్వంసం చేసారు కొందరు మేధావులు. స్నానంచేసి శుభ్రమైన మంచి దుస్తులు వేసుకుంటే ఆదోరకం హాయి-వేడి వేడి అన్నంమీద నేతిచుక్క వేసుకుని ఆవకాయతోనో గోంగూరతోన్నో కంచం లాగించేసే అది ఎటువంటి బూర్జువా హాయి అయినప్పటికీ బలే ఖుషాగా బాగుంటుంది. పండగలకి దూరమైతే మన కల్చర్‌కి దూరం అవుతాం. కల్చర్‌కి దూరమైతే మన సంఘం నుంచి విడిపోయి ఒంటెత్తు రామలింగాళ్ళవుతాం. ఆదివారం నాడుకాని శలవు రోజునకాని పెళ్ళాంతో తగువేసుకుని కూర్చుంటే చిటపటలు బావుంటాయి.... వేరే సిసింద్రీలూ సీమటపకాయలూ అక్కర్లేదు.

ఏమాట కామాటే చెప్పుకోవాలి. సంక్రాంతి, దసరా ఆడవాళ్ళ పండగయితే. దీపావళి మగపిల్లలు సరదాపడే పండగ. సత్యభామ నరకాసురుడితో యుద్ధం చేసినప్పటికీ చక్రం వదిలి దుష్ట సంహారం చేసింది శ్రీకృష్ణులవారే- అందాల ఆడవారికి మగఫోర్సు తోడయితే రాజ్యాలేలగలం కాకర పువ్వొత్తులు కాల్చేవాళ్ళూ, ఆటంబాంబులు కాల్చేవాళ్ళూ వేరు వేరుగా వున్నట్లే అల్లుళ్ళలోనూ సత్వ రజస్తమో గుణాలు కలవాళ్ళు ఆయా ప్రదేశాల్ని బట్టి మందుగుండు సామాను కాలుస్తారు.

ఇంగ్లీషు గ్రామరుకీ, దీపావళి బాణసంచాకీ ఏమైనా చుట్టరికం వుందా? వుంది. జె.వి.రమణయ్యగారి ఇంగ్లీషుగ్రామరు కథ అంతే నేతిపోపుకి. ఘటాటాలు మందుగుండు సామాను తయారుచేయడానికి ఆస్తుల్ని హారతి కర్పూరాల్లా హరింపజేసిన మహానుభావులున్నారు. కొందరు ఆదర్శాల కోసం తగలేస్తే కొందరు ఆనందం కోసం తగలేస్తారు

కొత్త అల్లుళ్ళకి ముందు తలంట్లగండం ఆ తర్వాత టపాకాయల గండం అని రెండు గండాలు అత్తవారింట్లో రాసిపెట్టివుంటాయి. ఆస్థాన బావరొచ్చి ఎముకలు విరిచేసి కాగుడు వేడీన్నీళ్ళలో ముంచి తీసి బయట పారేస్తాడు అత్తగారు అల్లుడి గొప్పలు ఇరుగూ పొరుగుకి వినిపిస్తూ అతడు బాంబులు కాలుస్తాడనీ చాలా పౌరుషశాలి అనీ పొగుడుతుంది. మరదళ్ళు, చిట్టి మరదులూ బావగారిచేత మందుగుండుసామాను అంతా కాల్పించాలని కాసుక్కూచుంటారు. పెళ్ళికూతురు కూడా దీపావళి సైగల్ని విసురుతూ కనిపించీ కనిపించకుండా కన్పిస్తూ వుంటుంది.

దీపావళిలోని కామెడీ ఎక్కడంటే — అత్తగారింటికి ఏ అల్లుడూ అమ్మాయి కోసం వస్తాడు కాని, టపాకాయలు కాల్చుకుందుకు రాడు అదీ అతని వీక్‌పాయింట్-పెళ్ళంతో జాలీగా కబుర్లు చెప్పుకుంటూ ధ్రిల్లూ ముచ్చట్లూ దొంగిలించాలని వస్తాడు కాని కొత్త పెళ్ళికొడుకు చిటపటల కోసం చిచ్చుబుడ్డి కోసం రాడుకదా!

సత్యభామకి ఛాన్సిచ్చాడు కాని మదనగోపాలుడు తలుచుకుంటే నరకాసురుణ్ని కొట్టలేడా అంతా కృష్ణలీల లంటారు కొందరు. పెళ్ళాలతో ఎలా కాపరం చెయ్యాలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు శ్రీరాముడు చెప్పలేదు కదా! మగాళ్ళు కాస్సేపు నిద్రపోయి ఆడాళ్ళని యుద్ధం చెయ్యమనాలి. ప్రతి ఇంటోనూ ఒక సత్యభామ వుంటుంది. వుండి తీరాలి కొత్త అల్లుళ్ళు పెళ్ళికూతురితో ఆ అమ్మాయి ఫ్రెండ్సుతో కలిసి దీపాలు వెలిగిస్తూ గుసగుసలాడవచ్చు అందరూ టపాకాయల హడావిడిలో వున్నపుడు కొత్త పెళ్ళికూతుర్ని టాకిల్ చేసి 'కొసరి కొసరి నాతో సరసములాడక' అనిపించుకుంటూ 'ముద్దులు దొంగిలించాలి' — పండగల్లో ఓ వయసు అమ్మాయిలంతా ఒకలాగే కనపడే ప్రమాదం వుంది. చీకట్లో తొందర్లో ప్రమాదాల్లోకెల్ల ప్రమాదం వదినగార్ని ముద్దెట్టుకోడం. అచ్చు తప్పులు పుస్తకాల్లో సహిస్తారు కాని అత్తవారింట్లో సహించరు - వైస్‌వెర్సా. మరదళ్ళు బావగారి పర్సు మీద వాలిపోతారు కాని దమ్మిడీకి పనికిరారు- వరమాన్నంలో చింతపిక్కలు వేయడానికి తప్ప. నిజ జీవితంలో హీరో కాకపోయినా అత్తారింట్లో అందర్లాకాక అల్లుడు హీరోగా కనపడాలి పెళ్ళికూతుళ్ళకి కమలహాసన్లూ సుమన్లూ జితేంద్రలూ అంటే యిష్టాలుంటాయి. అయినా వాటన్నిటినీ భరించి సర్దుకుపోవాలి. శ్రీదేవి సిల్కు-స్మితలతో పోల్చుకోకుండా పదహారు వేలమంది గోపికల్ని వూహించుకోకుండా వున్న ఒక్క గోపిక లాటి పెళ్ళాన్ని- అదే ఊర్వశి అదే రంభ అని సర్దుకుపోవాలి మగాళ్ళు.

కొత్త అల్లుళ్ళు మావగారి బెడ్రూంలోకి వెళ్ళకూడదు అలాగే మావగార్లు న్యూస్ పేపర్లు పట్టుకుని అమ్మాయి గదిలోకి రాజకీయాలు చర్చించేందుకు వెళ్ళరాదు. కొత్త

(14వ పేజీలో చూడండి)


**Livingston Pediatrics**
(Limited to infants, children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE. | 3542 STATE HWY. 27 |
| NEW BRUNSWICK | KENDAL PARK |
| NJ 08901 | NJ 08824 |
| (201) 246-7171 | (201) 297-1707 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE

**GRAND OPENING ON MAY 16, 1987**

************************************

§§§ P R I Y A   F A B R I C S §§§

************************************

( I.E.M. INC. )

**56 BROADWAY, PASSAIC, NJ 07055**

**TELEPHONE: (201) 779-0772**

## SAREES, DRESS MATERIAL & CORALS ###

#### costume tailoring ####

( Ladies Dresses, Salwar Kameej , & Saree Blouses etc. )

FOR YOUR FABRIC & BEST COSTUME TAILORING NEEDS V I S I T P R I Y A

## వెయ్యి వోల్టుల కవిత్వం

— ఆరుద్ర

గారడీవాడు ప్రవేశించి రకరకాల ప్రణాళికల
\+ కాగితం పువ్వులు
వాసన చూపెట్టి

నా బాధే నా ప్రేయసి
— అది
స్వర్గాదపి గరీయసి

పారిజాతసుమాలు సుమా అంటే గారడీవాడి
\+ కోరిక మీద పుర
జనులం మనం చప్పట్లు

ముళ్ళ కంచెలు మేసి బలిసిన
— చింతనిప్పుల కంటిరెప్పలు
ఎప్పుడయ్యా కప్పుకొంటాయి

కొడతాం ఆకలితో హాహాకారాహోరీ పో
\+ రాడి కాందిశీకులైన
ప్రేగులకు కట్లు

ఏడు మేడల మీదనుండే
— ఏడు మల్లెల ఎత్తుతూగే
రాచ చిన్నది ఎప్పుడయ్యా
తొంగి చూస్తుంది

కడతాం జోగి తూలుతున్న శరీరాన్ని
\+ నిటారుగా నించోపెట్టిందికి
గారడి వాడి బె

పువ్వుతొడిగిన పసిడి రవికలు
— నవ్వుతొడిగిన రవిక ముంగురు
నువ్వు అడిగిన ప్రశ్న కేమని
బదులు చెప్పాయి?

త్తంతో వెన్నెముకని కట్టివేయమని
\+ ప్రార్థిస్తాం గారడీ
వాడిని మళ్ళీ మళ్ళీ

— దారితప్పిన దేవకాంతను
కానుపొమ్మని చెయ్యి ఊపిందా

ప్రార్థిస్తాం అతగాడు తినిపించే
\+ రసగుల్లాలు మనలో తెరసెల్లా
లకు మధ్యనే ఉండే ఆ

కోటి జలపాతాల మాదిరి
— ఉరుకు కోర్కెల కానకట్టలు
విరక్కొట్టిందా

కలితో దెబ్బలాడతాయి, అంచేత
\+ గారడీవాడా తండ్రీ
మళ్ళా వాయించు నీ డో

వెతుక్కొంటూ ఇలావస్తే
— పుస్తకాల్లో మాటుమణిగిన
మాటలెందుకు సానపడతా
వెందు కన్నాదా

లు మళ్ళా చెప్పు నీ హాస్యం
\+ మా కడుపులు ఆకలిచేత
కాక నీ హాస్యం

— తోనే కడుపులు చెక్కలవనీ

\+ భూదేవంత అరుగు
ఆకాశమంత పందిరి

— గుచ్చిన ముత్యాలు తోరణాలుగా
గుచ్చని ముత్యాలు తలంబ్రాలుగా

\+ ఇంతలోకే ఇంద్రజాలం
కరిగి పోవాలా?

("ఆరుద్ర కవితలు" నుండి కృతజ్ఞతలతో) [జ్యోతి 15-8-49]

38 సంవత్సరాల తర్వాత శ్రీ ఆరుద్ర గారి కవిత ల్లోని తేడాకు భాణుకు చూపించాలని ముచ్చుకు రెండు.

— కే.ర.

## చెప్పొంచీ దేమిటంటే...

చింపేసిన కేలండరు కాగితాలు
నింపేసిన చెత్తబుట్ట వీధిలో
ఒంపేసిన తర్వాత మళ్ళా
పంపకు నా చిరునామాకు.

నిన్నంతా చీకటి సమస్య
నిన్న నిజంగా అమావాస్య
నేటి తిథి మాత్రం ప్రతిపత్తు
మేటి సమాజానికి ఇది విత్తు

ఇక్కడ ఎగిరే విహంగాలు
రెక్కలొచ్చిన ఖడ్గమృగాలు
ఇప్పుడు లేచే తరంగాలు
నిప్పులు చెరిగే భుజంగాలు

ఎన్నాళ్ళయ్యా చేతకాని నిట్టూర్పు
ఎన్నేళ్ళయ్యా ఈ చవట ఓర్పు
పస్తులుంటే తప్పదు మరణం
ప్రతిఘటిస్తే వీర మరణం

నినదించే వాడా నిదానించు
నిదురించే జబ్బు వివారించు
చావడంకాదయ్యా ఘనత
జీవింప చేయవయ్యా జనత!

చల్లగా నిండుతున్న గల్లాపెట్టె
కల్లలాడ నేర్చిన మొండికట్టె
కోరుకొంటాయా దొరగారి పైసలు?
కూలివాళ్ళ కష్టానికి పైసలు!

ధరమీద నిలవనంటూంది ధర
వెలవెల పోయింది బతుకు వెల
జడిగా కురుస్తోంది అలజడి
వడి పుంజుకుంది క్రాంతి సవ్వడి

ఆకాశం ఎర్రబడింది మాపున
అమరవీరుల రక్తం ప్రాపున
అంతలో నల్లబడ్డవి రేలు
అవినీతిపరుల నల్లచే కాబోలు.

తరుణ ఎగరేస్తే తిరుగుబాటు జండా
దాని చాటున దాక్కుంటాడు గూండా
దొమ్మి లూటీ దోపిడీ కాల్పులు
కుమ్ములాటలో నగిలేది అల్పులు.

ఈ పోట్లాట కొందరికి పెట్టుబడి
ఈ పోరాటం కొందరి వీధిబడి
ఇది చాలా మందికి అలసట
ఇది ప్రజల కవుతుందా బాసట!

ఆత్తరవా తేమిటి? వివరంగా చెప్పు
చెప్పడాని కేముంది? బీటముడి విప్పు!
సరిపెట్టుకు పోవడం సంస్కారం
సరిదిద్దుకు సాగడం పరిష్కారం

— ఆరుద్ర — (1980)


(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

## CHILDREN OF TELUGU FINE ARTS SOCIETY CELEBRATE VINAYAKA CHATURDHI

Sarada Krishnamoorthy

On August 30th, 1987, children celebrated Vinayaka Chaturdhi in Hindu Temple (New York) premises with their own puja!

The program included a lesson (filled with fun as well as knowledge) on how to proceed with any diety puja by Prof. Anand Mohan, who did the puja and made all participating children do the puja in a simplified way. Every one in the audience enjoyed the lesson as well as the puja, which was followed by a small cultural program. About 15 participated in the puja.

The following participated in the cultural program:

1. **Miss Sailaja Rao (17 yrs.)** chanted the invocation prayer. 2. **Miss Bharathi Chimmiri (13 yrs.)** chanted Ganesha Ashtakam. 3. **Miss Sarada (13 yrs.)** recited verses from Bhagavad Gita: Bhakti Yoga, 12th Chapter; and then translated those verses into English and explained them. 4. **Miss Archana and Miss Aradhana (8 and 12 yrs. respectively)** sang a Bhajan dedicated to Sri Maha Ganapathi. 5. Mini concert on veena by **Miss Srirekah Dayanidhi (14 yrs.)** and **Miss Lakshmi Rao (17 yrs.)**. 6. **Miss Sashikala Dayanidhi (8 yrs.)** played Sri Gananadha on veena. 7. **Miss Usha Raghunath (17 yrs.)** sang Sri Gananadham Bhajare song. 8. **Miss Bhavani Ravanan (9 yrs.)** sang in praise of Ganesha's brother, Sri Subramanya. 9. To end the program, **Miss Usha Raghunath** and her mother, **Mrs. Prabha Raghuanth** sang the Mangalam.

After all this, everybody had prasadam, prepared by members of TFAS.

Comments; Overall, I as well as others enjoyed the whole program. It was festive and it was a nice experience for me!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!!

## YOUTH TO ADULT- A TRANSITION!!!!

Living life and growing older is a hard battle to fight. As we mature, we begin to realize just how complicated life is! It's scary sometimes and also a little disappointing. At any time, the equilibrium of our lives, the comfortable image of ourselves and the world around us may be disrupted suddenly by something new forcing us into a painful re-evaluation. These disruptions create pain, anxiety and terror but also bring about wisdom and awareness. It is dealing with these changes that we develop and become an adult! .. **Lalitha Kattoju (20)**

**Mahwah, New Jersey**


# OUR COMPLIMENTS

# TO

# B & A SECURITIES CORPORATION

## ...For a job well done...

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**
**477 E. Butterfield Road, Suite 401**
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

BY ANUPAMA KATTOJU (19)
MAHWAH, NJ

1. What are the three states of the matter?
2. How many living Kingdoms are there in Biology?
3. What are the Kingdoms named?
4. What is the largest living animal on the planet?
5. What does the largest living animal eat?
6. What does DNA stand for?
7. How many strands are there in DNA?
8. What is the cause for a rainbow?
9. What is the atmosphere made up of?
10. What is the formula for sugar?
11. What is the smallest U.S. State?
12. What is the largest U.S. State?
13. What is the cause for thunder?
14. What is the formula for photosynthesis?
15. Which U.S. State has the m ost thunderstorms?
16. What is New Jersey's State Flower?
17. How long is the index finger on teh Statue of Liberty?
18. What is New York's State Bird?
19. What is the difference between physical and chemical changes?
20. What are the two types of energy universal to all?

.. For Answers see Page )

Every month 20 questions of interest are published in this column. Everyone is encouraged to participate. We are happy that many youth are joining this forum.....Editor

## PEN PALS, A NICE IDEA

Ms. Anupama Kattoju wrote to us that there is considerable interest among the youth to know about and make friends with Telugu youth living in the other parts of this country and India. We felt that this is a novel idea and from this month we are starting a Telugu PenPal Connection. Those who are interested in participating are requested to send in their addresses, hobbies etc. WE ALSO REQUIRE STATEMENT FROM THE PARTICIPANT WHICH IS AS FOLLOWS:

**"I am participating in the Telugu PenPal Connection on my own accord and TFAS nor Telugu Jyothi or its members are not responsible for any direct or indirect consequences araising out of this column."**


Children under 18 need the permission of their parents/guardian.

Address for correspondence: Telugu PenPal Connection c/o Dr. K. Raghunath, 1 Wood Lake Drive, Piscataway, NJ 08854. Your names will be published in the subsequent issues. Thanks to Anu & Sirisha..Ed

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో రు. 150 గెలుపొందిన రచన

# అపరిచిత అతిథి

పాటిబండ్ల రజని




బ్రతుకు భారం మోయలేని మధ్య తరగతి కుటుంబీకుడిలా ఈసురోమంటూ వచ్చి డిపోలో ఆగింది బస్.

సమయం రాత్రి పదకొండు దాటింది. మధ్యలో ఆగిపోయిన బస్సునీ, రోడ్డు రవాణా సంస్థనీ తిట్టుకుంటూ నిద్రకళ్ళతో దిగిపోతున్నారు ప్రయాణీకులు.

వారందరితోపాటు భయం భయంగా దిక్కులు చూస్తూ దిగిందో అందమైన యువతి. ఇటువంటి పరిస్థితిని ఊహించనందువల్లనో ఏమో తెల్లగా పాలిపోయి వడిలిపోతున్న తెల్ల కలువలా వుందామె మొహం. స్వల్పంగా కంపిస్తున్నాయామె పెదవులు.

"చూడండి మిస్. ఇప్పుడు ఒంటరిగా వెళ్ళడం మీకు కష్టమైతే తెల్లవారేవరకూ అదుగో ఆ వెయిటింగ్ రూమ్‌లో కూర్చోండి" ముక్తసరిగా చెప్పి తన బాధ్యత తీరిపోయినట్లు వెళ్ళిపోయాడు కండక్టర్. తప్పు చేసిన వ్యక్తిని ద్వీప కల్పంలో ఒంటరిగా వదలి వెళ్ళిపోతున్నట్లు వెళ్ళిపోతున్న ఇతర ప్రయాణీకుల వంక చూసి నిట్టూరుస్తూ తన ఎయిర్ బ్యాగ్‌ను, బుట్టను తీసుకుని వెయిటింగ్ రూమ్ వైపు నడిచిందాయువతి. రొమ్పురొమ్పుగా బిచ్చగాళ్ళతోనూ, ప్రయాణీకులతోనూ, మూటలతోనూ నిండి అసహ్యంగా వుందా వెయిటింగ్ రూమ్. కాలు పెట్టడానికి కూడా ఖాళీ లేకుండా వున్న ఆ గదిలో ఎలా గడపాలో అర్థంగాక మూసి వున్న ఒక స్టాల్ ముందు వున్న బెంచిపై జారగిలబడి నిస్త్రాణగా కళ్ళు మూసుకుంది ఆ యువతి. మధ్యాహ్నం ఎప్పుడో హడావిడిగా చేసిన భోజనం. అంతే మరేమీ తీసుకోపోవటం వల్ల విపరీతమైన ఆకలిగా వుందామెకు. ఎయిర్ బ్యాగ్ లోనుంచి బిస్కెట్ ప్యాకెట్ తీస్తూ ఎవరో తననే చూస్తున్నట్లుగా అనిపించి ప్రక్కలకు చూసిందామె.

వెకిలిగా నవ్వారు అక్కడే నిలబడి వున్న ఇద్దరు యువకులు. గుండె దడ దడ లాడిందామెకు. ఒళ్ళంతా చెమట పట్టసాగింది ఆ డిసెంబర్‌లో కూడా. మెడలోని గొలుసు కన్పించకుండా చెంగు మెడ చుట్టూ కప్పుకుంటూ బిగుసుకుని కూర్చుంది. ఆ బెంచి ప్రక్క నుంచి ఈల వేసుకుంటూ రెండసార్లు అటూ ఇటూ తిరిగారు. ఇంకోసారి వాళ్ళు తన దగ్గరకు వస్తే భయంతో స్పృహ తప్పేట్లుందామెకు.

ఇంతలో చేతిలోని లాఠీ ఊపుకుంటూ అటుగా వస్తున్న కానిస్టేబుల్‌ని చూసి వింతగా మెరిసాయి ఆ

## రచయిత్రి స్వపరిచయం

పుట్టిన 21 సంవత్సరాల తరువాత పుత్రికోత్సాహాన్ని పొందిన తల్లిదండ్రులు ఝాన్సీలక్ష్మి, సీతాపతి రావులు. స్థానిక సర్వోదయ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయినిని. పుస్తకాలు చదవడం, కవితలు రాయడం హాబీలు. ప్రాణ స్నేహితురాలు 'లక్ష్మి' అనుభవానికి నా ఊహ కలిస్తే తయారైన నా మొదటి కథ ఇది. జన్మ నివ్వడమే కాక యుక్తాయుక్తాలు తెలిపి, వ్యక్తిని చేసిన నా తల్లిదండ్రుల రుణం ఎలా తీర్చుకోలేనో రచయిత్రిగా నాకు జన్మనిచ్చిన 'ఆంధ్రజ్యోతి' రుణం కూడా అంతగా తీర్చుకోలేనిది. 'రజని కథ రాసిందా' అని ఆశ్చర్యపోయే వాళ్ళందరికీ నా ఈ మొదటి కథ అంకితం.

—పాటిబండ్ల రజని, తిరువూరు.



యువతి కళ్ళు. ఏమీ తెలియని అమాయకుల్లా ఆ కానిస్టేబుల్‌కు ఎదురువెళ్ళారు ఆ కుర్రాళ్ళిద్దరూ ''హలో కానిస్టేబుల్ సాబ్'' అంటూ. ఆ కానిస్టేబుల్ కూడా నవ్వుతూ మాట్లాడి వాళ్ళ దగ్గర్నుంచి ఓ సిగిరెట్ తీసుకుని 'అచ్ఛా' వస్తా. అంటూ వెళ్ళిపోతున్నాడు.

ఆ యువకులిద్దరూ ఆమె వైపు తిరిగి విలాసంగా కళ్ళెగరేస్తూ నవ్వారు.

ఆ యువతి అవేమీ పట్టించుకోకుండా తన సామాను చేతిలోకి తీసుకుంటూ 'కానిస్టేబుల్' అంటూ పిలిచింది దర్పంగా. వెనక్కు తిరిగి 'క్యా' అంటూ విసుగ్గా దగ్గరకు వచ్చాడు.

''నిన్ను బావగారు పంపలేదా?'' అందామె గంభీరంగా.

''ఎవరు మీ బావగారు?'' వేళాకోళంగా అడిగాడు అతను. ఫక్కున నవ్వారు ఆ రోమియోలు.

''డి.ఎస్.పి. వాల్మీకి గారు'' అందామె.

అంతే అటెన్షన్‌లోకి వచ్చేసాడు ఆ కానిస్టేబుల్. ''లేదమ్మా!'' అన్నాడు తన ఇందాకటి ప్రవర్తన గుర్తు తెచ్చుకుని భయపడుతూ.

''సరేలే. కరుణాదేవిగారు అంటే వాల్మీకి గారి భార్య నాకు కజిన్. నేను ఈ వేళ వస్తానని లెటర్ రాశాను. బస్సు ఆలస్యంగా రావటం వల్ల వాళ్ళు పంపిన వాళ్ళు ఎవరూ కన్పించలేదు'' అంది సాలోచనగా. ''ప్చ్! అడ్రస్, ఇంటినెంబర్ కూడా తెలీదు' స్వగతంగా అన్నట్లుగా అంది.

''పోనీలెండమ్మా. నేను పంపిస్తాను పదండి'' అని 'దొంగ నాయాళ్ళారా ఆడపిల్ల కనపడితే అట్టా పళ్ళికిలించి చూడటమే. కాళ్ళిరగ్గొట్టి బొక్కలోకి తోసేస్తాను' అని కసిరాడు ఇందాకటి యువకుల్ని. తెల్లబోయి చూస్తూ వెళ్ళిపోయారు వాళ్ళు.

తనే స్వయంగా ఆటోలో తీసుకువెళ్ళి డి.ఎస్.పి. గారి ఇంటిముందు దింపి వెళ్ళిపోయాడు అతను. నెమ్మదిగా వెళ్ళి కాలింగ్‌బెల్ మోగించిందామె. వంట మనిషి కాబోలు వచ్చి తలుపు తీసింది. ప్రశ్నార్థకంగా చూసిందామె వైపు.

''నేను కరుణాదేవిగారి కోసం వచ్చాను'' సమాధానం చెప్పిందా యువతి.

''అలాగా, లోపలికి రండమ్మా. అమ్మగారు, అయ్యగారూ ఇవాళ సాయంత్రమే విశాఖపట్నం వెళ్ళారు'' అందామె.

''అరే. నేను రేపు పొద్దునే వెళ్ళిపోవాలే..సరే... నన్ను తెల్లవారుఝామున లేపు'' అని చెప్పి గెస్ట్ రూమ్‌లోకి వెళ్ళి పడుకుందా యువతి. తెల్లవారుఝామునే లేచి కరుణాదేవిగారి కిమ్మని వంట మనిషి చేతికి ఓ కవర్ ఇచ్చి వెళ్ళిపోయింది. ఆ సాయంత్రం ఆ కవర్ తెరిచి చూసిన కరుణాదేవి గారికి అందులో వున్న ఉత్తరంలో కొన్ని వాక్యాలు కన్పించాయి.

గౌ. కరుణాదేవిగారికి నమస్కారములు.

ఎవరా ఈ అపరిచిత అతిథి అని ఆశ్చర్యపోతున్నారు కదూ. నేను మీకు అపరిచితురాలినే. కాలేజి నుండి స్వంత ఊరికి వెళుతూ బస్ చెడిపోవటం వల్ల బస్టాండ్‌లో చిక్కుబడి పోయాను. అవకాశం కోసం చూస్తున్న ఇద్దరు రోమియోలనూ, వారిని చూసీ చూడనట్లు పోతున్న కానిస్టేబుల్‌ను చూడగానే ఆగిపోయిన మా బస్ ప్రక్క నుండి వైజాగ్ వైపు వెళుతున్న మీరు కనిపించిన సంగతి గుర్తు వచ్చింది. ఫలితం–నేను మీ కజిన్‌గా అబద్ధం ఆడి మీ ఇంట్లో ఒక్క రాత్రికి ఆశ్రయం పొందాను. ఇలా చేయటం వలన మీ వారి కేసుల లిస్టు నుండి ఒక రేప్ కేసునూ, ఒక డెకాయిట్ కేసునూ తప్పించాననుకుంటున్నాను. నా దుస్సాహసాన్ని మీరు అర్థం చేసుకుని క్షమిస్తారని ఆశిస్తూ–

మీ అపరిచిత అతిథి
సమీర

ఆ ఉత్తరం చదివిన కరుణాదేవి పెదవులపై చిరునవ్వు నాట్యం చేసింది. వెంటనే లెటర్ హెడ్ అందుకొని సమీర రాసిన అడ్రస్‌కు లెటర్ వ్రాసింది. అందులో ఒకే వాక్యం వుంది. అది–

వెల్‌డన్ సమీరా వెల్‌డన్

- విత్ బెస్ట్ కాంప్లిమెంట్స్
కరుణా వాల్మీకి

## కానుక

నీ బరువును నీ భుజముల
మోయ జూచే మూర్ఖుడా!
సొంత గడపన బిచ్చమెత్తుక
ఏగుదెంచిన బిచ్చగాడా!
సంశయింపక నీ బరువులన్నీ
ఈశ్వరుపై మోపి వేయుము
తిరిగి చూడక భయము వీడుము
నీకోరిక
తన శ్వాసతో తను తాకిన
దివ్వె కాంతిని ఆర్పి వేయును
కోరికతో మలినమైన
ప్రేమ కానుక స్వీకరించుట
అపవిత్రము—
ఎదనిండగ ప్రేమ పొంగులో
వొసగు దానిని
శంక విడచి అందుకొనుము.

ఆధారం :
రవీంద్రనాథ ఠాగోర్

అనుసరణ :
శ్రీరాం పున్నయ్య


NEWLY OPENED

CHAND PALACE

CHAND PALACE
EXOTIC INDIAN CUISINE
79 Washington Street • Morristown, New Jersey
(201) 539-7433

Buffet & Ala Carte Luncheon
Private Banquet Room For Up To 35 People
Catering
DAILY LUNCHEON & DINNER SPECIALS
Seafood, Vegetarian & Meat Dishes prepared with mild, medium or hot spices. Enjoy authentic Indian tandoori entrees brought sizzling to your table from our charcoal clay oven.

*Bring your own wine*

Open for Dinner 7 Days 5 p.m. to 10:30 p.m.
Lunch Monday thru Saturday 11:30 a.m. to 2:30 p.m.

# రామమూర్తికి రాజాలక్ష్మి అవార్డు

ఈనాడు — ఆగష్టు 15, 1987

మద్రాసు, ఆగస్టు 14: ఈ సంవత్సరం రాజాలక్ష్మి అవార్డుకు అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన ప్రముఖ నాడీశస్త్రచికిత్సా నిపుణుడు ప్రొఫెసర్ బి. రామమూర్తిని ఎంపిక చేసినట్లు రాజాలక్ష్మి ఫౌండేషన్ మేనేజింగ్‌ట్రస్టీ పి.వి. రమణయ్యరాజా ఒక పత్రికాప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు పొందిన వారికి ఇరవైవేల రూపాయల నగదును ఒక ఫలకాన్ని బహూకరిస్తారు. అవార్డును నవంబర్ పందొమ్మిదో తేదీన మద్రాసులో జరిగే ఉత్సవంలో ప్రొఫెసర్ రామమూర్తికి అందజేస్తారని రమణయ్యరాజా ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రొఫెసర్ రామమూర్తి అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన నాడీశస్త్రచికిత్సా నిపుణుడే కాక ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్‌న్యూరో లాజికల్ సర్జరీ అధ్యక్షులుగా కూడా ఉన్నారు. నాడీశస్త్రచికిత్సా



రంగంలో ఆయన అనేక విషయాలను కనుగొన్నారని రమణయ్యరాజా తెలిపారు. అనేక జాతీయ అంతర్జాతీయ సంఘాలలో ఆయనకు సభ్యత్వం ఉంది. అంతర్జాతీయ సంస్థల్లో అనేక పదవులు చేపట్టిన రామమూర్తికి భారత ప్రభుత్వం గతంలో పద్మభూషణ్ ఆనరరీ బ్రిగేడియర్ ధన్వంతరి అవార్డు ఇచ్చి సత్కరించిందని ప్రకటనలో పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీతో సహా అనేక యూనివర్సిటీ బోర్డుల్లో ఆయన సభ్యులుగా ఉన్నారు. ఆయన అనేక పుస్తకాలు రాశారు. అవార్డుగ్రహీత హోదాలో ఆయనను అమెరికాలోని డాక్టర్ కె.వి.రావ్ దంపతులు, న్యూజెర్సీ తెలుగు లలిత కళా అకాడమీ సభ్యులు అమెరికాకు ఆహ్వానించారని రమణయ్యరాజా తెలిపారు. కళా,సాహిత్య శాస్త్రీయరంగాలలో విశేష కృషి చేసిన వారికిచ్చే రాజాలక్ష్మి అవార్డును 1979లో ప్రవేశపెట్టినట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు రమణయ్యరాజా తన ప్రకటనలో పేర్కొన్నారు.

MADRAS NEWS TODAY

## Yet another award for Ramamurthi

Madras, Aug 14: Professor B. Ramamurthy, the internationally renowned neurosurgeon has won yet another award, this time from the Sri Raja Lakshmi Foundation. The award carries a cash prize of Rs. 20,000 and a citation. The neurosurgeon is also being invited to the United States under the sponsorship of Dr. K.V. Rao and Jyothi Rao the physician-couple of New York in cooperation with the Telugu Fine Arts Society, News Jersey.

